కథ

# అస్తిత్వం

రాత్రి పది గంటలయింది.

సంజయ్ ఇంటికొస్తూనే 'అన్నం పెట్టు' అన్నాడు భార్యనుద్దేశించి.

యామిని అప్పటికే టేబుల్‌మీద అన్నీ సిద్ధం చేసి వుంచింది.

సంజయ్ భోజనానికి కూర్చున్నాడు.

తను తినబోయే ముందు 'నువ్వు తిన్నావా?' అని అడుగుతాడేమోనని ఆరోజూ ఎదురుచూసింది యామిని.

కానీ అనలేదు. కాసేపు చూసి, ఆ తరువాత లోపలికి వెళ్ళి తనూ ఒక ప్లేట్ తెచ్చుకుని భర్త ఎదురుగా కూర్చుంది.

''నువ్వు తర్వాత తినొచ్చు కదా. ఒక పక్కన నాకు వడ్డిస్తూ నువ్వూ ఇప్పుడే కూర్చోవాలా?'' చిరాగ్గా అన్నాడు.

ఆ మాటలకు యామిని చేతిలోని ముద్ద టక్కున ప్లేట్లోకి జారిపోయింది. కళ్ళల్లో గిర్రున నీళ్ళు తిరిగాయి. ఒక్క విసురున లేచి ప్లేట్ వంటింట్లో పెట్టి వచ్చింది. సంజయ్ పప్పుతో అప్పడం కొరుక్కుని తినడంలో బిజీగా వున్నాడు.

భోజన కార్యక్రమం తరువాత టీవీ చూస్తూ సిగరెట్ కాల్చాడు సంజయ్. ''నాకు సిగరెట్ వాసన పడదు'' అని లోగడ ఒకటి రెండుసార్లు భర్తతో అంది యామిని. అయినా అతను సిగరెట్ ఆమె ఎదురుగానే కాలుస్తాడు.

యామిని మనసంతా ఉదాసీనంగా మారింది.

వంటిల్లు సర్ది-లైటార్పి వచ్చి డబుల్ కాట్ బెడ్ మీద ఒక పక్కన ముడుచుకొని పడుకుంది. అప్పుడైనా 'అన్నం తినలేదేం' అని భార్యను అడగలేదు సంజయ్.

కడుపునిండిన అతను తన మరో ఆకలి తీర్చుకోవటం కోసం అమాంతం ఆమె మీద పడిపోయాడు.

''ప్లీజ్! ఇప్పుడు నాకు మూడ్ లేదు'' అంది యామిని.

''నాకుంది. అయినా మూడ్ ఉండాల్సింది మగవాడికి కానీ ఆడదానికి కాదు'' కరుకుగా అన్నాడు సంజయ్. ఉడుంపట్టులాంటి భర్త కౌగిలి నుంచి విదిలించుకొని పారిపోవాలని అనిపించింది యామినికి.

కానీ శక్తి చాలలేదు.

ఆ తర్వాత-

అలసి సొలసి గొడ్డులా గుర్రుపెట్టి నిద్రపోతున్న భర్తను చూస్తుంటే ఉక్రోషం వచ్చింది యామినికి.

కొత్తకాపురం-

పెళ్ళయి పట్టుమని పది వారాలు కూడా కాలేదు. అప్పుడే ఇలా! పది వారాలేమిటి-పదవ రోజే మర్చిపోలేని చేదు అనుభవం ఎదురయింది యామినికి.

ఆ రోజు యామిని, సంజయ్‌లకి ఫస్ట్‌నైట్.

ఉదయం నుంచే ఇంట్లో హడావుడీ మొదలయింది.

అదంతా యామినికి నచ్చలేదు.

చిన్నప్పటి నుండీ పుట్టి పెరిగిన వాతావరణంలో-తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ళు ఎదుట తెల్లచీర కట్టుకుని - పాల గ్లాసుతో పడకగదిలోకి వెళ్ళటమనే ఊహే ఇబ్బందిగా వుంది యామినికి.

ఏకాంతంలో 'నువ్వు, నేను మాత్రమే-' అన్న భావంలో ఒకరికొకరై, ఒకరిలో ఒకరైపోవడంలో వున్న స్వేచ్ఛ, ప్రైవసీ ఈ గర్భాదాన తంతులో వుండవని అనిపించింది.

అందుకే తనకనిపించిన విషయాన్ని ధైర్యంగా తల్లికి చెప్పింది.

ఆ తల్లి వెళ్ళి తండ్రితో చెప్పింది. వాళ్ళిద్దరూ..

'ఇదెక్కడి పిల్ల?' అనుకుంటూనే 'అల్లుడేమనుకుంటాడో' అని సందేహపడటం యామిని గమనించింది.

అందుకే-పెళ్ళి కొడుకు సంజయ్ ఒంటరిగా లాన్‌లో కూర్చుని వున్నప్పుడు మెల్లిగా అడుగులో అడుగువేస్తూ వెళ్ళి సిగ్గుతో తలవంచుకుని చెప్పవలసిన రీతిలో చెప్పింది.

ఆ మాటలకు అదోలా నవ్వుతూ ''యాజ్ యూ విష్.. బట్..కానీ ఇక్కడ నేను అనాల్సిన మాటల్ని నువ్వు అనేసావ్. ఎందుకంటే ఇలాంటి విషయాల్లో ఆడవాళ్ళు సిగ్గుపడతారని, ఇంత చొరవ చెయ్యరని విన్నాను నేను'' అన్నాడు సంజయ్.

అవాక్కయిపోయింది యామిని.

ఇప్పుడు అంత సిగ్గులేనిదానిలా తనేం మాట్లాడిందని?

తమ ఇద్దరికీ సంబంధించిన ఒక విషయం గురించి ఆమాత్రం స్వేచ్ఛతో తన అభిప్రాయాన్ని చెబితే తప్పేమిటి? అనిపించింది ఆమెకు.

అన్న మాటలు సరిపోనట్లు వాడిబాణం లాంటి మరో మాట వదిలాడు సంజయ్.

''సంప్రదాయ కుటుంబంలో పుట్టిన ఆడపిల్లలు-కొన్ని విషయాలలో తక్కువ మాట్లాడితే బాగుంటుంది-''

ఆ మాటలు చురచుర మండించాయి ఆమె హృదయాన్ని. అవమానంతో ముఖం పాలిపోయింది.

కన్నీళ్ళు ఉబికి వస్తుండగా చటుక్కున అక్కడి నుంచి లోపలికి వెళ్ళిపోయింది.

ఆ రాత్రి-

అరమోడ్పులు కావాల్సిన కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

పులకింత కలిగించాల్సిన పురుషస్పర్శ, పురుగు పాకుతున్నంత జుగుప్సను కలిగించింది.

ప్రథమ సమాగం చేదు అనుభవాన్ని మిగిల్చింది.

అందుకే-చిరునవ్వులు చిందించాల్సిన ఆ రాత్రి దిండులో తలదూర్చి నిశ్శబ్దంగా ఎంతసేపో ఏడ్చింది యామిని.

తను భయపడినంతా అయింది.

ఆ రోజు మొట్టమొదటిసారి అతనిని చూడగానే తనకు కలిగిన భావం నిజమయింది అనుకుంది యామిని బాధగా.

తను తల్లిదండ్రులకు ఎంతగానో చెప్పి చూసింది.

అయినా వాళ్ళు తన మాట వినలేదు.

తెలివితక్కువతనంగా, అనుభవం లేని మాటలుగా కొట్టిపారేసారు- అనుకోగానే ఆరోజు పెళ్ళి చూపులనాడు తమ ఇంట్లో జరిగిన సంభాషణ గుర్తుకు

వచ్చింది యామినికి.
పెళ్ళివాళ్ళు వచ్చి ఆరో
యామినిని చూసి నచ్చిందని చె
ప్పారు.
యామిని తల్లిదండ్రుల
ఆనందంతో కాళ్ళు నేలమీద నిల
లేదు ఆరోజంతా.
''అది ఎందుకలా ము
మాడ్చుకొని వుంది'' తండ్రి తల్లి
అడుగుతున్న ప్రశ్న యామి
చెవుల్లో పడింది.
''ఏమో అడుగుదాం'' అంట
''యామినీ. ఇలా రావమ్మా
అంటూ పిల్చింది తల్లి. ''అబ్బా
ఎలా వున్నాడే? నీకు నచ్చాడా?'
''అబ్బాయి బాగానే వున్నా
కానీ నాకు నచ్చలేదు.''
''అంటే?''
''అతని మాట్లాడే పద్ధతి, అ ని
హావభావాలు అతని చూపుల్లో ని
చులకన భావం, మాటల్లో అ ం
భావం నాకు నచ్చలేదు. ఇతని తో
కల్సి హాపీగా జీవితం సాగించల ను
అని ఎందుకనో నాకన్పిస్తోంది''
అంది యామిని సంకో ం
లేకుండా.
కూతురి మాటలకు తార జా
వ్వలా ఎగిరిపడ్డాడు తండ్రి.
''నిన్ను చదివించి నేను ఒ ద్ధి
తక్కువ పని చేసానని ఇప్పుడు ని
పిస్తోంది. రాజాలాంటి సంబం ం.
అందం, పెద్ద ఉద్యోగం, ఆస్తి పా
స్తులు అన్నీ వున్న ఇలాంటి వ ఘ
దొరకటానికి ఏ ఆడపిల్ల అయి నా
పెట్టిపుట్టాలే. మన చుట్టపక్కా ం
దరూ 'ఇది చాలా గొప్ప
సంబంధం. కుదిరితే పిల్ల అదృష్ట ం
తురాలు' అని ఒక పక్కన చెప్ప సుంటుంటే నువ్వు కుండ బద్దలు కొట్టి
నట్లు నాకు నచ్చలేదని చెబుతా ? చూడగానే మనిషి స్వభావాన్ని కనిపెట్టే
యటానికి నువ్వు అంత తెలివి లదాన్ని అనుకుంటున్నావా? అయినా పిల్ల
వాడి గుణగణాల్ని గురించి కూ నేను ఎంక్వయిరీ చేసాను. చాలా బుద్ధిమం
తుడట. మేం మాత్రం అన్ని షయాలూ ఆలోచించకుండా ఎలా చేస్తాం.
నువ్వు సుఖంగా, సంతోషంగా వుండాలని మేము మాత్రం కోరుకోమా?''
అని ఆరోజంతా లెక్చరర్ ఇస్తూనే వున్నాడు యామిని తండ్రి.
''ఒప్పుకోమ్మా మంచి సంబంధం. ఇలాంటి అవకాశం చేయిజారి
పోతే-మళ్ళీ మళ్ళీ రాదు. వివాహ విషయంలో అన్నీ ఒక చోట వుండవు
అంటారు. కానీ ఈ అబ్బాయికి అన్నీ బాగున్నాయి!'' అని హితబోధ చేసింది
తల్లి.
పెళ్ళి సంబంధం అంటే పెద్దవాళ్ళు



చూసేది
కులగోత్రాలు, జాతకాలు, ఆస్తిపా
స్తులు, అందచందాలు ఇవే, కానీ-పైకి
కనిపించని అతి సూక్ష్మమైన విషయాలు పెళ్ళికి-కావాల్సిన అసలు క్వాలిఫికే
షన్స్ అని వాళ్ళకు తెలియదు.

డా. కొఠారి వాణీచలపతిరావు

కొన్ని విషయాలు చెబితే అర్థం కావు.
చెప్పకుండా తెలుసుకోగల సామర్థ్యం, సూక్ష్మదృష్టి అందరికీ వుండవు. లోకం

పోకడ తప్పు, నలుగురు నడిచే దారిన గొర్రెలా తలవంచుకుని నడవటం తప్ప- కాస్త ఆగి నిదానంగా కొత్తకోణంలో ఆలోచించటానికి ఎవరూ ప్రయత్నించరు.

ఎన్నుకున్నా అందరి ఆడవాళ్ళలా ఆమెకూ తలవంచుకుని సంజయ్‌తో మూడుముళ్ళూ వేయించుకోక తప్పలేదు.

ఫలితం- మధురానుభూతులేమీ లేకుండా ఎప్పుడంటే అప్పుడు అతని చేతిలో 'మరబొమ్మ'లా మారిపోవడం.

ఇద్దరూ దగ్గరగా వున్నా 'దగ్గరితనం' మనసులోకి రావడం లేదు.

ఒకరిలో ఒకరు కలిసిపోయినా తాదాత్మ్యత హృదయాన్ని తాకడం లేదు.

స్త్రీని తన చేతుల్లో మైనపు ముద్దలా కరిగించే శక్తి పురుషుడి ప్రేమించే మనసుకు వుంటుంది.

ఆమె హృదయ వీణను రాగాలు పలికించే శక్తి అతని ఆత్మీయస్పర్శకు వుంటుంది.

పురుషుని మనోభావాలను అర్థం చేసుకోవటానికి స్త్రీకి అతని మాటలు అక్కరలేదు. ప్రేమగీతాలు అక్కరలేదు.

అతని హృదయ స్పందనలే చాలు.

భర్త చూపుల్లో, హావభావాల్లో, చేతివేళ్ళ కొసల్లో ప్రేమభావం 'నువ్వు నాదానివి' అన్న భద్రతాభావం వుంటే చాలు, అలాంటి భర్తకు స్త్రీ తన జీవితాన్నే అర్పితం చేస్తుంది.

కానీ సంజయ్‌లో 'నేను మొగవాడిని' అన్న గర్వం, 'తను ఆడది' అన్న చులకన భావం తప్ప మరేమీ లేదు.

★★★

సంజయ్ భార్యతో ఏది చెప్పాలనుకున్నా ముఖంలోకి చూస్తూ కాక ఏ గోడకో, తలుపునకో చెబుతున్నట్లు చెబుతాడు. అందులో ఆర్డర్ తప్ప 'నీ అభిప్రాయం ఏమిటి?', 'నీకు వీలవుతుందా?' వంటి ప్రశ్నలేమీ వుండవు.

''రేపు సండే మా ఫ్రెండ్, అతని భార్య డిన్నర్‌కు వస్తున్నారు''

విని వూరుకుంది యామిని

''వినబడిందా?''

''వినబడింది''

''రేపన్నా వంట కాస్త స్పెషల్‌గా ఉండేట్లు చూడు.''

''....''

మితంగా మాట్లాడటం, మౌనంగానే ఎక్కువ కాలం గడపటం పెళ్ళయినప్పటి నుండీ అలవాటైపోయింది యామినికి.

భర్త ఆమెతో అవసరాన్ని మించి మాట్లాడడు గనుక ఆమెకూ మాట్లాడాల్సిన అవసరం పడటం లేదు. సరసాలు, సరదాలు, చిలిపి చేష్టలు వుండవు గనుక సిగ్గుపడాల్సిన అవసరం అసలే రావడం లేదు. అతని చెంత ఆమెకు ఎలాంటి భావావేశాలు, కోర్కెలు అనుభూతులు వుండవు.

అంతా మౌనం!


ఎటు చూసినా నిశ్శబ్దం.

ప్రతి పనిలోనూ యాంత్రికత.

ఆడదాని జీవితంలో 'నరకం' అంటే ఇంతకన్నా మరేముంటుంది? 'ఇదేనా వైవాహిక జీవితం అంటే' అని ఎన్నిసార్లో తనను తాను ప్రశ్నించుకుంది యామిని.

★★★

వంటా, వార్పూ- అతిథి మర్యాదలు- ఇవన్నీ కొత్తేమీ కాదు యామినికి.




చకచకా వంట చేసేసి అతిథిలు వచ్చే సమయానికి కడిగిన ముత్యంలా తయారయింది.

సంజయ్ మిత్రుడు ఆదిత్య, అతని భార్య నీలిమ ఎనిమిది గంటలకల్లా వచ్చేసారు. పచ్చటి, గుండ్రటి ముఖంతో ముద్దబంతిపువ్వులా వుంది నీలిమ. ఆమె నుదుటి మీద ఎర్రటి కుంకుమబొట్టు పొద్దుపొడుపు సూర్యుడిలా ఆకర్షణీయంగా వుంది.

పెద్ద పెద్ద కళ్ళతో ఇల్లంతా కలయచూస్తూ కూర్చుంది. పరస్పర పరిచయాలయ్యాయి.

''నా వైఫ్ యామిని. ఎమ్.బి.ఏ'' అని సంజయ్ పరిచయం చేసినప్పుడు చేతులు జోడించి చిరునవ్వుతో నమస్కారం చేస్తున్న యామినిని నఖశిఖ పర్యంతం కనురెప్ప వెయ్యకుండా చూసాడు ఆదిత్య.

ఇబ్బందిపడుతూ అక్కడి నుండి పనున్నట్లు యామిని లోపలికి వెళుతుంటే- సన్నటి ఆమె నడుమును- ఆ నడుము మీద నాట్యం చేస్తున్న పెద్ద జడను చూసాడు.

''నీలూ! యామినిగారు చూడు. అంత చదువుకున్నా ఎంత సింపుల్‌గా వున్నారో!'' అన్నాడు ఆదిత్య మెచ్చుకోలుగా.

''నీలిమగారు నాకన్నా సింపుల్‌గా వున్నారు.'' కావాలనే అంది యామిని.

ఆ మాటలకు ''హా!హ్హా!హ్హా!'' అని బిగ్గరగా నవ్వాడు ఆదిత్య.

''పొరపాటు పడ్డారు. అది సింప్లిసిటీ కాదు. పల్లెటూరితనం. ఆవిడ పదహారణాల అచ్చమైన పల్లెటూరి మనిషి. అతి బిడియస్తురాలు. అందుకే ఈ సిటీలో ఎక్కడికి తీసుకురావాలన్నా నాకు భయంగా వుంటుంది.'' అన్నాడు ఆదిత్య.

'ఈ మనిషికి ఎక్కడ ఎలా మాట్లాడాలో తెలియదులా వుంది. కొత్తవాళ్ళ ముందు అదీ మొదటి పరిచయంలో భార్యను తీసిపడేసినట్లు మాట్లాడుతున్నాడంటే- ఏమాత్రం సంస్కారం తెలియని వ్యక్తి' అనుకుంది యామిని చికాకుగా.

భర్త మాటలకు చిన్నబుచ్చుకున్న నీలిమ బలవంతంగా చిరునవ్వు నవ్వింది.

''నీలూ! యామినిగారిని చూసి నువ్వు చాలా నేర్చుకోవాలి. వచ్చిన దగ్గరి నుంచి చూస్తున్నాను. ఎంత యాక్టివ్‌గా చురుకుగా అన్ని పనులు చేసుకుంటూ పోతున్నారో. అందుకే నిన్ను కాస్త ఆ వళ్ళు తగ్గించమని అంటాను రోజూ''

ఇబ్బందికరమైన ఆ వాతావరణంలో తను వుండలేక, ఆమెను వుంచలేక ''రండి... లోపలికి వెళ్దాం'' అని నీలిమను ఆప్యాయంగా చెయ్యి పట్టుకుని లోపలికి తీసికెళ్ళింది యామిని.

''ఏమిటోయ్ మా ఆవిడని అంతగా మెచ్చుకుంటున్నావ్. నాకు మాత్రం ఆవిడలో స్పెషాలిటీ ఏమీ కనిపించలేదు-'' అని ఏదో జోకేసినట్లుగా పెద్దగా భర్త నవ్వడం వెనక నుండి వికృతంగా వినిపించింది యామినికి.

''వంటంతా అయిపోయింది. అప్పడాలు వేయించటం ఒక్కటే వుంది. మీరిలా కూర్చుని కబుర్లు చెప్పండి. వింటూ నేను ఆ పని చేస్తాను.'' అని వంటింట్లో కుర్చీ వేసింది యామిని.

''నన్నేమయినా సాయం చేయమంటారా?''. మర్యాదపూర్వకంగా అంది నీలిమ.

''అవసరం లేదు. అయిపో

యుంది.''

''మీకు చాలా శ్రమ ఇస్తున్నాం కదూ.''

''స్నేహితులు ఇంటికి రావడం శ్రమ ఎలా అవుతుంది. ఆనందం అవుతుంది కానీ. అందులోనూ మొదటి పరిచయంలోనే మీరు నాకు చాలా నచ్చారు. గుమ్మంలో మీరు అడుగు పెట్టారో లేదో మీ మనసు తాలూకు సువాసన మొగలిపువ్వులా మా ఇల్లంతా గుప్పుమని వ్యాపించింది. మీ కంఠం వినడం ఇప్పుడే కదా. అదయితే జలతరంగిణిలా వుంది'' మనస్ఫూర్తిగా అంది యామిని.

ఆ మాటలకు నమ్మలేనట్లు చూసింది నీలిమ.

''మిమ్మల్ని నేను పొగడటం లేదు. నిజం చెబుతున్నాను.''

నీలిమ కళ్ళల్లో అదో విధమైన కాంతి తళుక్కున మెరిసింది త్రుటికాలం.

డైనింగ్ టేబుల్ దగ్గర మళ్ళీ ఆదిత్య బారినపడక తప్పలేదు యామినికి.

నాలుగు ప్లేట్లు పెడుతున్న భార్యనుద్దేశించి ''మీరు కూడా మాతో తింటారా?'' అని ప్రశ్నించాడు సంజయ్.

''అవును'' ఈసారి ఆ మాటను సూటిగా అంది యామిని.

''నలుగురం కలిసే భోంచేద్దాం'' అన్నాడు ఆదిత్య.

అన్నం తింటున్నంతసేపూ ఏదో వాగుతూనే వున్నాడు ఆదిత్య. ''వంట బ్రహ్మాండంగా వుంది యామినిగారూ. నీలూ. ఈ వంకాయకూర చూడు ఎంత రుచిగా వుందో. నువ్వు చేస్తే ఛండాలంగా వుంటుంది.'' అతని ఒక్కొక్క మాట యామిని వంటి మీద తేళ్ళు, జెర్రులు పాకినట్లు చేస్తున్నాయి.

అందుకే ఇక భరించలేక అంది ''పొరుగింటి పుల్లకూర రుచి అంటే అదే. అయినా నన్ను మెచ్చుకునే ప్రయత్నంలో మాటిమాటికీ మీరు మీ భార్యను కించపరుస్తున్నారు. అది నాకు ఇబ్బందిగా వుంటుందన్న విషయం దయచేసి మీరు గమనించాలి'' అంది యామిని వుండబట్టలేక. ఎంత మామూలుగా అనాలని ప్రయత్నించినా ఆమె కంఠంలో కాస్త తీవ్రత ధ్వనించింది.

అది గమనించిన సంజయ్ తక్కున తలెత్తి కోపంగా భార్యవంక చూసాడు.

పెరుగన్నంలో టమోటా పచ్చడి నంచుకోవటంలో బిజీగా వున్న ఆదిత్య గమనించినట్లు కనిపించలేదు.

'ఆదిత్య భోజన ప్రియుడు' అన్న విషయం అతను అన్నం తినే పద్ధతే చెబుతుంది.

అయినా భార్య మాటలకు సమాధానంగానో, మిత్రుడిని సమర్థించే నెపంతోనో ఇలా అన్నాడు సంజయ్. ''నువ్వు అంతగా మెచ్చుకోవటానికి ఇందులో పెద్ద విశేషమేముందని. వంట చేయడం ఆడవాళ్ళకు జన్మతః వచ్చిన విద్య. ఒక రోజు నన్ను మీ ఇంటికి భోజనానికి పిలువు. నీలిమగారి వంటను నేనూ లొట్టలేసుకుంటూ తినకపోతే అప్పుడు అడుగు'' అన్నాడు సంజయ్.

''అవును. అన్నట్టు మర్చిపోయాను. నెక్స్ట్ సండే మీరిద్దరూ మా ఇంటికి భోజనానికి వస్తున్నారు.'' అన్నాడు ఆదిత్య.

వెంటనే అందుకుంది నీలిమ.

''అవును యామినిగారూ. నేను వెళ్ళేటప్పుడు చెప్పాలనుకుంటున్న మాటల్ని ఈయన ఇప్పుడే చెప్పారు. మీరు తప్పక రావాలి. మళ్ళీ సాటర్‌డే నేనొకసారి ఫోన్ చేస్తాను'' అంటూ.

''చూద్దాం'' అని చిరునవ్వు నవ్వి ఊరుకుంది యామిని.

''ఆమె వచ్చినా రాకపోయినా నేను మాత్రం రెడీ'' అన్నాడు సంజయ్.

''ఇక వెళ్ళి వస్తాం'' లేచారు ఆదిత్య, నీలిమ.

వెళ్తున్న నీలిమకు బొట్టుపెట్టి, పూలు, పండ్లు, బ్లౌజ్‌పీస్ చేతిలో పెట్టింది యామిని. వాళ్ళు అలా వెళ్ళటం ఆలస్యం సంజయ్ భార్యవంక కోపంగా చూస్తూ ''ఇంటికొచ్చిన వాళ్ళతో అలాగేనా బిహేవ్ చేసేది. నువ్వు రాష్‌గా మాట్లాడేసరికి పాపం ఆదిత్య చిన్నబుచ్చుకున్నాడు'' అన్నాడు.

వళ్ళు మండిపోయింది యామినికి. కోపంలో ఆరోజు అన్నాళ్ళ మౌనం బద్దలయిపోయింది.

''ఆయన మాటలకు పాపం ఆవిడ వచ్చినప్పటినుంచీ చిన్నబుచ్చుకుంటోంది. కొత్త వాళ్ళు ముందు మీ ఫ్రెండు అలా మాటిమాటికీ భార్యను తక్కువ చేసి మాట్లాడడం బాగుందా?''

''వాడి భార్యను వాడు తక్కువ చేసి మాట్లాడితే నీకెందుకు రోషం-?''

''నాకెందుకంటే ఆవిడ నా సాటి స్త్రీ కాబట్టి. భర్త అలా మాట్లాడితే ఎలా ఫీలవుతుందో నాకూ తెలుసు కాబట్టి వూరుకోలేకపోయాను.''

''ఎందుకు వూరుకోలేవు చదువుకున్న దానివి కాబట్టి. చదువుకున్న ఆడదానికి ఇంత పొగరుంటుందని ముందు తెలిస్తే అసలు నిన్ను పెళ్ళి చేసుకునేవాణ్ణే కాదు-''

''ఏ కాలంలో వున్నారు మీరు?!''

''ఏ కాలంలో వున్నా మగవాడు మగవాడే. ఆడది ఆడదే. మామీద ఆధారపడి బతుకుతున్నవాళ్ళు. మేం లేకుంటే మీకు ఉనికి లేదు.''

ఆ తరువాత వినదల్చుకోలేదు యామిని. అతనితో వాదించటం ఇక అనవసరం అనిపించి అక్కడి నుంచి వెళ్ళిపోయింది. ఆరోజు నుంచి ఆమె ఆలోచనా పద్ధతే మారిపోయింది. నేను కోరుకున్న జీవితం ఇది కాదు అని ఎన్నిసార్లో అనుకుంది.

★★★

''నాకు మద్రాసులో ఒక ప్రయివేట్ కంపెనీలో జాబ్ వచ్చింది. వెళ్ళిపోతున్నాను'' సూట్‌కేస్ సర్దుకుంటూ అంది యామిని.

సంజయ్ ఒక్కసారిగా షాక్ తిన్నాడు ఆ మాటలకు.

''నీకు ఉద్యోగమా? ఎందుకు?!''

''అదేం ప్రశ్న! ఉద్యోగం ఎవరయినా ఎందుకు చేస్తారు? చదువుకున్న చదువును సార్థకం చేసుకోవటానికి, డబ్బు సంపాదించటానికి..''

''నీకు ఆ ఉద్దేశం వున్నట్లు నాకు చెప్పలేదేం?''

''మీరు అడగలేదు. కనీసం పెళ్ళి చూపులలోనయినా నీ ఫ్యూచర్ ప్లాన్స్ ఏమిటి, జీవితంలో ఎలా సెటిల్ అవుదామని నీ అభిప్రాయం?' వంటి ప్రశ్నలేమీ లేకుండా 'వంట చేయడం వచ్చా?' 'ఇంటి పనులు అన్నీ సక్రమంగా చేసుకోగలవా?' అని మాత్రమే అడిగారు. మీరు అడిగినవి నాకు వచ్చినవి గనుక 'వచ్చు' అని సమాధానం చెప్పాను-''

''ఇప్పుడు నీకు ఏం తక్కువయిందని? తిండి లేదా, డబ్బు లేదా-''

''ఆ రెండూ తక్కువయినా నేను బాధపడను. అంతకన్నా విలువైన నా అస్తిత్వం ఈ ఇంట్లో నాకు కరువయింది. అందుకే అది దొరికే చోటుకు వెళుతున్నాను. గుడ్ బై'' అంటూ సూట్‌కేస్ చేతబట్టుకొని చకచకా నడుచుకుంటూ వెళ్ళిపోయింది యామిని.

ఊహించని ఆ హఠాత్ సంఘటనకి నివ్వెరపోతూ వెనక నిల్చుండిపోయాడు సంజయ్.

